## సోమన్నకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న సోమ గోపికృష్ణ అన్నపూర్ణ దంపతులు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 26:** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల కేంద్రంలో శ్రీ కనక సోమేశ్వర స్వామి గుట్టపై నాలుగో శ్రావణ సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక మొక్కుల తో అభిషేకం నిర్వహించారు. లక్ష పత్రి లక్ష వస్త్రాలతో మల్లాపూర్ గ్రామానికి చెందిన సోమ గోపికృష్ణ అన్నపూర్ణ ,అశ్విని కుమార్ హారిక దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓ భక్తురాలు మెట్టు మెట్టుకు కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు అలాగే పురోహితులు బల్లెపెల్లి ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో వరద పాయసం చక్కెర ధార మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు సంఘ రాజన్న మాట్లాడుతూ సోమవారం రోజున సుమారు పదివేల మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారని వారికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఖానాపూర్ పట్టణానికి చెందిన భక్తునికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాల 2005-2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 26:** మెట్ పల్లి పట్టణంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల 2005 -2008 ఎంపీసీ ఎంపీసీ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు విద్యార్థులు తమ చిన్ననాటి తీపి గురుతులు అనుభవాలను ఒకరికొకరు ఆనందంగా పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తం “బీజేవై ఫౌండేషన్”

నిరుపేద మహిళకు10,000/- రూపాయల ఆర్థిక సహాయం

పేద కుటుంబానికి అండగా ఉంటామని కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ హామీ



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ద్వారకనగర్ లోని ఒక నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,ఈసీఐఎల్ శౌర్య హాస్పిటల్ లో శస్త్ర చికిత్స జరిగిన అనంతరం ఆపరేషన్ ఫెయిల్ అయి, ఆమెకు దిక్కు తోచని స్థితిలో మంచాన పడి ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆలోచనతో స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ వెంటనే ఆ బాధితున్ని తన నివాసానికి పిలిపించుకొని పూర్తి వివరాలు తెలుసుకోగా సుమారు రెండు లక్షల వరకు వైద్యానికి ఖర్చు అవుతుందని చెప్పడంతో వెంటనే సానుకూలంగా స్పందించిన బింగి జంగయ్య యాదవ్ నేను అండగా ఉన్నానంటూ ధైర్యం చెప్పి తక్షణమే హాస్పటల్లో చేర్పించి చికిత్సను ప్రారంభించాలని బాధితులకు మనోధైర్యాన్ని చెప్పారు.

# బొడ్డు గూడెం స్టేజి సమీపంలో రెండు బైకులు ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు...

గాయపడిన వ్యక్తులను పోలీస్ వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్న అడ్డ గూడూరు పోలీసులు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 26:** రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. తొర్రూరు వలిగొండ జాతీయ రహదారి బొడ్డు గూడెం స్టేజి సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను పోలీసు వాహనంలో తరలించి మానవత్వం చాటుకున్నారు అడ్డ గూడూరు పోలీసులు దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అడ్డ గూడూరు మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన గుండ తరుణ్ తిరుమలగిరి నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. అలాగే తొర్రూరు మండలంలోని చికాటాయపాలెంకు చెందిన మంగళపల్లి మల్సూర్ వేల్పు కొండ మహేందర్ పోచంపల్లి వెళ్లి తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు బొడ్డు గూడెం స్టేజి వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు పోలీసులకు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అంబులెన్సు ఆలస్యం కావడంతో గాయపడిన మాల్సూర్ మహేందర్ లను పోలీసులు పెట్రోలింగ్ వాహనంలో చాడ వరకు తీసుకువెళ్ళారు. అక్కడకు 108 అంబులెన్సు రావడంతో అందులో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యువత చెడు అలవాట్లను వదలాలి

# క్రీడల్లో అత్యున్నత శిఖరాలకు ఎదగాలి







**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 26:** యువత చెడు అలవాట్లను వదిలిపెట్టి డ్రగ్స్ జోలికి వెళ్లకుండా గొప్ప ఆశయంతో క్రీడల్లో పాల్గొని అత్యున్నత శిఖరాలకు ఎదగాలని ఏసిపి రాములు పిలుపునిచ్చారు. సోమవారం శామీర్ పేట మండలం మజీద్ పూర్ లోని జైన్ హెరిటేజ్ ఇంటర్నేషనల్ పాఠశాల క్యాంపస్ లో కమ్యూనిటీ పోలింగ్ శామీర్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాములు మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల జోలికి వెళ్లొద్దని చెడు అలవాట్లకు బానిస కాకుండా గొప్ప ఆశయాన్ని సాధించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కోరారు . శామీర్ పేట ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలు గా మారితే జీవితాలు నాశనం అవుతాయని ఆయన యువతకు సూచించారు

క్రీడల్లో నిత్యం శిక్షణ పొంది క్రీడా పోటీల్లో పాల్గొని భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలో పాల్గొంటే రికార్డులను సృష్టించ గలుగుతారని యువతకు గొ సందేశం ఇచ్చారు.

**18 టీములు గా పాల్గొని వాలీబాల్ ఆడిన యువత**

కాగా ఈ వాలీబాల్ క్రీడల్లో ఉమ్మడి శామీర్ పేట మండలం తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని యువత 18 టీములు గా వాలీబాల్ క్రీడల్లో పాల్గొని ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఈ వాలీబాల్ పోటీలో యువత హోరాహోరీగా తలపడి మొదటి బహుమతిగా శామీర్ పేట పోలీస్ స్టేషన్ టీం విజేతగా గెలుపొందారు. ద్వితీయ బహుమతి విజేతగా జగ్గంగూడ టీం తృతీయ బహుమతి విజేతలుగా తూము కుంట టీం గెలుపొందింది, విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందించిన ఏసిపి వాలీబాల్ క్రీడా పోటీలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ టీమ్ లకు ఏసిపి రాములు ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు హారిక మునీందర్ దశరథ్ నాయక్ తూము కుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి శామీర్ పేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైయస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి బాలేష్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ కేసుల ఛేదించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 26:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని దుబ్బ వాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 40 సీసీ కెమెరాలు ను స్థానిక ప్రజలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. పట్టణ మండల అన్ని గ్రామాల ప్రజలు వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రం గా ఉపయోగపడుతుందన్నారు. మెట్ పల్లి పట్టణంలో ఈ మధ్య కాలంలో రెండు సంవత్సరాల బాలుడు కిడ్నాప్ కేసును సీసీ కెమెరాల ద్వారా గుర్తించి 16 గంటల్లోనే ఛేదించడం జరిగిందని అన్నారు .సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఎర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త లు తీసుకోవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ యొక్క సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన స్థానిక ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, మెట్ పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి ఎస్సై లు చిరంజీవి రాజు పోలీసు సిబ్బంది కాలనీ ప్రజలు స్థానిక వ్యాపారులు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సంగు గంగాధర్ బొడ్ల అనిల్ సంగు హనుమాండ్లు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ బొడ్ల రమేష్ ఆకుల ప్రవీణ్ బొడ్ల రాజారెడ్డి జెట్టి లింగం ఎర్రోళ్ల హనుమాండ్లు రాజు లింబాద్రి భూమా రెడ్డి మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో నూతన ఎస్సీ బాలికల హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

... ఎస్ఎఫ్ఐ బృందం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని ఎస్సీ బాలికల హాస్టల్ భవనాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించి నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలతో పాటు హాస్టళ్ళలో సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సమరభేరి సంఘర్షణ సైకిల్ యాత్రలో భాగంగా 4వ రోజు ఆదివారం రాత్రి ఆలేరు కు చేరుకుని గిరిజన బాలుర వసతి గృహంలో సర్వే చేసి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకుని రాత్రి బస చేశారు. మరుసటి రోజు సోమవారం ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం పట్టణంలోని చాకలి అయిలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ బాలికల హాస్టల్ లో సర్వే చేసి హాస్టల్ లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లవుడియ రాజు లు మాట్లాడుతూ ఎస్సీ బాలికల హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. హాస్టల్ పై పెచ్చులు ఊడి పడుతున్నాయని దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సరైన మరుగుదొడ్లు స్నానపు గదుల సదుపాయం లేకపోవడం దారుణమని విమర్శించారు. వెంటనే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఏర్పాటు చేసి వెంటనే విద్యాశాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ వేముల నాగరాజు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాగేందర్ ఆలేరు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష సహాయ కార్యదర్శులు కందుల నాగరాజు కంతి విక్రమ్ నాయకులు కాముని ప్రణయ్ సాయిని కళ్యాణ్ చింతకింది మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మండల అధ్యక్షులు నిమ్మ రమేష్



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగస్టు 26:** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు ? 19,92,500/- విలువ గల 66 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ ప్రియతమ నాయకులు శ్రీ దామోదర రాజనరసింహ పేద ప్రజల కోసం సీఎం సహాయనిధి నుండి చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు సహాయం శీర్ట్ లబ్ధిదారులు దామోదర రాజనర్సింహ కు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుబేదార్ మాన్ కిషన్ టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్ సుధాకర్ వై సత్యనారాయణ నరసింహారెడ్డి నారాయణ విష్ణువర్ధన్ రెడ్డి ఆసిలి సాగర్ రామగల్ల అంజయ్య మహేష్ రెడ్డి సోలాపురం రాజు అవినాష్ చిన్న మల్లేశం తుకారాం అడివయ్య ,సాయిబాబా లక్ష్మీనారాయణ పులి రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల పోరాట సమితి జేపీసీ కార్యవర్గం ఏర్పాటు



**షణ్ముఖ వెలుగు జగిత్యాల పట్టణం ఆగష్టు 26:** ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లాలోని వివిధ మాల సంఘాలకు చెందిన నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని జేఏసి ని ఏర్పాటు చేశారు ఇందుకు గాను జిల్లాకు చెందిన గౌరవ అధ్యక్షులుగా మద్దెల నారాయణ గౌరవ సలహాదారులు గా కొప్పుల వెంకటరమణ కంటె అంజయ్య న్యాయ సలహాదారులు గా నకుమల్ల లక్ష్మి నారాయణ మీడియా ఇంచార్జి గా నర్రా రాజేందర్ కన్వీనర్ లుగా కారంగుల వసంత రావు చిత్తారి ప్రభాకర్ మ్యాదరి శ్రీహరి వేల్పుల ప్రవీణ్ ఉరుమడ్ల లక్ష్మణ్ రాగుల నర్సింగరావు కోశాధికారిగా కడమండ కమలాకర్ లను తాత్కాలిక కార్యవర్గం గా ఎన్నుకున్నారు సెప్టెంబర్ మొదటి వారం లో జిల్లా మాలలకు పిలుపునిచ్చి భారీ బహిరంగ సభ నిర్వహించి ఉత్సాహ వంతులను ఉద్యమాన్ని ముందుకు నడిపే నాయకులను ఎన్నుకొని భవిష్యత్తు పోరాట కార్యాచరణ ను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్ కాయితి శ్రీనివాస్ నాపరి ప్రవీణ్ కుమార్ బొల్లం ప్రభాకర్ నర్రా రాజు నక్క సురేశ్ కాయితి కిషన్ బోనకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ చార్జర్ కోసం మద్యం మత్తులో మహిళను హత్య చేసిన నిందితుడు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 26:** మద్యం మత్తులో ఓ మహిళను హత్య చేసి నిందితుడు పరారైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 23న చోటు చేసుకోగా కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు 48 గంటల్లోనే నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు దుండిగల్ పోలీస్ స్టేషన్ లో సోమవారం మేడ్చల్ జోన్ డిసిపి కె.కోటి రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ తాండా-2 కు చెందిన జె.శాంతభాయి (45) అదే గ్రామంలో కిరాణం కొట్టు నడుపుకుంటు జీవనం సాగిస్తుంది,ఆమెకు ఒక కూతురు. భర్త కొడుకు ఇది వరకే చనిపోగా ఒంటరిగా ఉంటుంది,వరంగల్ జిల్లా సుబేదారి హన్మకొండ రెవెన్యూ కాలనీకి చెందిన రావుల కమల్ కుమార్ (37) అల్ట్రా క్లినిక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తూ ఆమె ఇంటి పక్కనే నెల రోజులు గా అద్దెకు ఉంటున్నాడు,ఈ నెల 21న తన మొబైల్ ఛార్జర్ పోయిందంటూ మృతురాలి తో గోడవపడ్డాడు అంతటితో ఆగని అతను 23న అర్ధరాత్రి వెళ్లి గొడవకు దిగగానే మహిళ ప్రతిఘటించడంతో మద్యం మత్తులో ఆమెను బలంగా తోయడంతో తలకు బలమైన గాయాలై అధిక రక్తస్రావంతో కేకలు వేసినట్లు ఆయన తెలిపాడు, తప్పించుకునే ప్రయత్నంలో నిందితుడు ఆమె నోరు,ముక్కు మూయడం తోనే ఊపిరాడక చనిపోయినట్లు తెలిపాడు అనంతరం సొంత వూరు కు వెళ్ళాడు,కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి ఫుటేజీ ఆధారంగా ఈ నెల 25న గాగిల్లపూర్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసి విచారించగా నిందితుడు నేరం ఒప్పుకున్నట్లు డిసిపి తెలిపాడు,సిసి ఫుటేజి ఆధారంగా కేసును ఛేదించామని కాలనీ అసోసియేషన్ సభ్యులు కమ్యూనిటీ సభ్యులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు, నిందితున్ని రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపాడు ఏసీపీ శ్రీనివాస రెడ్డి,సిఐ పి.సతీష్ డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ ఎస్.సతీష్,ఎస్ ఐ శంకర్,ఎస్ ఓ టి సిబ్బందిని అభినందించారు.

## జనని ఆధ్వర్యంలో వచ్చే నెల 2న వ్యాసరచన పోటీలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 26:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చే నెల 2న వ్యాసరచన పోటీ పరీక్షను ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం (ఎస్ ఆర్ కె వి)లో ఉదయం 11:00 - 12:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జనని స్వచ్ఛంద సేవా సంస్థ పేర్కొంది. ఆ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యాసంస్థల యాజమాన్యాలకు కరపత్రాన్ని అందజేశారు. ప్రతి పాఠశాల నుండి 8,9,10 తరగతుల నుండి ఐదుగురు విద్యార్థుల చొప్పున పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలను కోరారు. వ్యాసరచన పోటీలో పాల్గొనదలచిన వారు జనని స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కుంతావత్ కమలాకర్ (మొబైల్ నెంబర్ 9849790604)కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్ అధ్యక్షుడు పేరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ బృందానికి ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేసిన మంగ అరవింద్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 26:** ఎస్ఎఫ్ఐ జిల్లావ్యాప్తంగా తలపెట్టిన సమరభేరి సంఘర్షణ సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం ఆలేరు కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆలేరు మాజీ సెక్రెటరీ మంగ అరవింద్ ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపిక వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మమత ఆయా అశ్విని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

మినిస్ట్రీ మహా సేన

మెదక్ జిల్లా అధ్యక్షుడుజి నర్సింలు



**షణ్ముఖ వెలుగు దినపత్రిక టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 26:** మెదక్ ఎస్సి ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల వారిని కులాలుగా విడదీయవద్దు అంటూ సోమవారం ఎస్ ఎస్ ఎం బి ఎం మహా సేన జాతీయ రాష్ట్ర కొంగర అనిల్ కుమార్ పిలుపు మేరకు సెప్టెంబర్ 27న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు మెదక్ జిల్లాలో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు గరుగుల నర్సింలు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మోతే భుజంగం మెదక్ టౌన్ అధ్యక్షులు వడ్ల సల్మాన్ రాజు వెల్దుర్తి మండల అధ్యక్షులు పోచయ్య హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు దేవదాస్ శంకరం పేట మండల ఉపాధ్యక్షులు శ్రీమాన్ శ్రీ లారీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు ఉపాధ్యక్షులు దండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 26 :** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండలానికి చెందిన పధ్నాలుగు లక్షల నలపై ఏడు వేల రూపాయల విలువగల 60 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే దాన్ని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఆయన వెంట నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు ఉన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com